




# పూజా హెగ్డేతో వరుణ్ ధావన్

## నెట్టింట సెగలు రేపుతోన్న రొమాంటిక్ స్టిల్!

టాలీవుడ్ బుట్టబొమ్మ పూజా హెగ్డే కు ఇప్పుడో హిట్ కావాలి. సౌత్, నార్త్‌లలో కూడా పూజా హెగ్డే పరిస్థితేం బాగోలేదనే విషయం తెలియంది కాదు. ఆమెకు ఒక మంచి హిట్ పడితేనే ఏ ఇండస్ట్రీలోనైనా కొన్నాళ్ల పాటు మళ్లీ చక్రం తిప్పగలదు. లేదంటే మాత్రం దుకాణం సర్దేయాల్సిన పరిస్థితి నెలకొంది అంటే ఆశ్చర్యపోవాల్సిన అవసరమే లేదు. ఈ మధ్యకాలంలో కొన్ని మంచి అవకాశాలను కూడా వదులుకున్న పూజా హెగ్డే, ప్రస్తుతం సౌత్, నార్త్‌లతో బిజీ అయ్యేందుకు ప్రయత్నాలు చేస్తోంది. ఈ క్రమంలో ఆమె నటిస్తోన్న బాలీవుడ్ ఫిల్మ్ 'హాయ్ జవానీ తో ఇష్క్ హోనా హై' నుంచి విడుదలైన ఓ పిక్, పూజాను వార్తలలో నిలిచేలా చేస్తోంది.తెలుగు సినిమాబాలీవుడ్ యంగ్ హీరో వరుణ్ ధావన్  హీరోగా, పూజా హెగ్డే హీరోయిన్‌గా నటిస్తున్న చిత్రం 'హాయ్ జవానీ తో ఇష్క్ హోనా హై' . తండ్రి డేవిడ్ ధావన్ దర్శకత్వంలో వరుణ్ చేస్తున్న ఈ రొమాంటిక్ ఎంటర్టైనర్ ప్రస్తుతం సోషల్ మీడియాలో హాట్ టాపిక్ అవుతోంది. ఇంతకు ముందు ఈ సినిమాకు సంబంధించి కొన్ని వీడియోలు లీకైన విషయం తెలిసిందే. ఆ వీడియోలలో పూజా, వరుణ్ రొమాంటిక్ మూడ్‌లో కనిపించారు. ఇప్పుడదే సన్నివేశానికి సంబంధించిన పిక్‌ని మేకర్స్ అధికారికంగా విడుదల చేశారు. హీరో వరుణ్ ధావన్ ఈ రొమాంటిక్ పిక్‌ని షేర్ చేసి, 'ప్రేమ ఒక్కసారే పుడుతుంది' అంటూ రాసుకొచ్చారు. ఆయన షేర్ చేసిన ఈ పిక్ ప్రస్తుతం సోషల్ మీడియాలో సెగలు రేపుతోంది.ఈ పిక్‌లో నది ఒడ్డున ఇసుక తిన్నెలపై వరుణ్ ధావన్ ఒడిలో పూజా హెగ్డే కూర్చుని ఉంది. ఈ ఫొటోలో వీరిద్దరి మధ్య కెమిస్ట్రీ అదిరిపోయింది. గతంలో ఈ సీక్వెన్స్‌కు సంబంధించిన కొన్ని వీడియోలు లీక్ అయినప్పుడే, ఈ జంట వార్తలలో నిలిచింది. ఇప్పుడు అఫీషియల్‌గా వచ్చిన ఈ పిక్.. సమ్మర్ హీట్‌ను మరింత పెంచేస్తోంది. ఈ చిత్రంలో పూజా హెగ్డేతో పాటు మృణాల్ ఠాకూర్ కూడా మరో హీరోయిన్‌గా నటిస్తోన్న విషయం తెలిసిందే. ఈ సినిమాను జూన్ 5న విడుదల చేయాలని మేకర్స్ అధికారికంగా విడుదల తేదీని ప్రకటించారు. కానీ, ఇప్పుడు యష్ 'టాక్సిక్' కోసం ఒక వారం వాయిదా వేస్తున్నట్లుగా తెలుస్తోంది. జూన్ 12న ఈ చిత్రాన్ని విడుదల చేయబోతున్నట్లుగా మేకర్స్ న్యూ రిలీజ్ డేట్‌ని అనౌన్స్ చేశారు. ప్రస్తుతం పూజా, వరుణ్‌ల ఈ పిక్ మాత్రం సోషల్ మీడియాలో బాగా వైరల్ అవుతూ, సినిమాను వార్తల్లో ఉంచేలా చేస్తోంది.

